ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం, ఏప్రిల్ 11, 2026 పేజీలు: 6


# విద్యా విప్లవానికి నాంది..

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



నాగిరెడ్డిపేట్(లింగంపేట్), ఏప్రిల్10(ప్రజాజ్యోతి): విద్యా విప్లవానికి నాందిగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిలుస్తుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. శుక్రవారం లింగంపేట మండలంలోని మోతె గ్రామంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ జహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శట్కార్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి,జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ,ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల విద్యార్థులు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేసిందని ఈ పాఠశాలలో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులకు ఒకే చోట విద్యను అభ్యసించే సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు.ఈ పాఠశాలతో గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఎల్లారెడ్డి నియోజకవర్గానికి స్కూల్‌ను మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,వివిధ మండలాల ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నివారణకు ముందస్తు

# నిఘా అవసరం

-బాన్సువాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

-నైట్ పెట్రోలింగ్ ముమ్మరం.. అప్రమత్తతే నేరాల నివారణకు ఆయుధం

- జిల్లా ఎస్పి యం రాజేష్ చంద్ర

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 10. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర శుక్రవారం నాడు బాన్సువాడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది హాజరు (రోల్ కాల్), వారి క్రమశిక్షణ మరియు సమయపాలనను స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా, ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తాను చెబుతున్న సూచనలు సిబ్బందికి ఏ మేరకు అర్థమయ్యాయో కూడా స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులు మరియు ఫిర్యాదుదారుల పట్ల మానవీయ కోణంలో గౌరవంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని త్వరితగతిన పరిష్కరించడం ద్వారా పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత పెంచాలని ఎస్పీ కోరారు. ప్రజల ఫిర్యాదుల పట్ల వేగంగా స్పందించి పరిష్కార దిశగా పనిచేయాలని స్పష్టం చేశారు. చివరగా, జిల్లాలో ఇటీవల జరుగుతున్న ఆస్తి సంబంధిత నేరాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, రాత్రి సమయాల్లో నిరంతర పెట్రోలింగ్, గస్తీ పెంచాలని, అనుమానితులపై నిశిత నిఘా ఉంచాలని బాన్సువాడ ఎస్.హెచ్.ఓ ని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడరాదని, ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పి విఠల్ రెడ్డి, ఎస్.హెచ్.ఓ శ్రీధర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.0



## కలెక్టరేట్ రహదారి సమీపంలో సానిటేషన్‌పై జిల్లా

# కలెక్టర్ ఆకస్మిక పరిశీలన

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 10. (ప్రజాజ్యోతి)**

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టరేట్ రహదారి సమీపంలో శానిటేషన్ పరిస్థితులను శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల్లో శుభ్రత, చెత్త నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.రోడ్డు పక్కన చెత్త , నీటి నిల్వలు వంటి తదితర వాటిని పరిశీలించి సంబంధిత మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు సానిటేషన్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిరంతర శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు.అదేవిధంగా, పట్టణ పరిసరాల్లో పారిశుధ్యాన్ని కచ్చితంగా నిర్వహించడం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన వాతావరణం కోసం అధికారులు సమన్వయము తో కలిసి పనిచేయాలని సూచించారు.



# మర్యాదపూర్వకంగా చైర్మన్ కలిసిన పాస్టర్ అసోసియేషన్

బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి10 ఏప్రిల్

భీంగల్ మున్సిపల్‌లో ఈరోజు ప్రత్యేకమైన మర్యాదపూర్వక సమావేశం జరిగింది. క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన మండల్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భీంగల్ మున్సిపల్ చైర్మన్ బోదిరే నాగమణి – స్వామి మరియు వైస్ చైర్మన్ సంటి లత – జీజీ నర్సయ్యా గార్లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో.... పాస్టర్స్ అసోసియేషన్అధ్యక్షులు పాస్టర్ సుధాకర్,గౌరవ అధ్యక్షులు పాస్టర్ డి సామ్యూల్, జనరల్ సెక్రెటరీ పాస్టర్ పిలోమోన్ కైరాట్రెజరర్ పాస్టర్ నెల్సన్, పాస్టర్ టి సామ్యూల్ మరియు పాస్టర్ డానియల్ గార్లు మిగతా సేవకులు పాల్గొనడం మున్సిపల్‌లో ప్రత్యేకమైన మర్యాదపూర్వక సమావేశం జరిగింది. మున్సిపల్ చైర్మన్ బోదిరే నాగమణిని కలిసి ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు చైర్మన్‌కు తమ అభినందనలు తెలియజేస్తూ, పట్టణ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. అలాగే సమాజానికి సేవ చేస్తున్న పాస్టర్ల తరఫున తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బోదిరే నాగమణిమాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. క్రైస్తవ పాస్టర్లకు అన్ని విధాల సహకారం అందిస్తామని పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. పాస్టర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది. సభ్యులు మున్సిపల్ చైర్మన్ బద్రి నాగమణిని కలిసి ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు చైర్మన్‌కు తమ అభినందనలు తెలియజేస్తూ, పట్టణ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. అలాగే సమాజానికి సేవ చేస్తున్న పాస్టర్ల తరఫున తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

మున్సిపల్ చైర్మన్ బద్రి నాగమణి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. పాస్టర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు





పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది. మున్సిపల్‌లో ఈరోజు ప్రత్యేకమైన మర్యాదపూర్వక సమావేశం జరిగింది. క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ సభ్యులు మున్సిపల్ చైర్మన్ బద్రి నాగమణిని కలిసి ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు చైర్మన్‌కు తమ అభినందనలు తెలియజేస్తూ, పట్టణ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. అలాగే సమాజానికి సేవ చేస్తున్న పాస్టర్ల తరఫున తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

మున్సిపల్ చైర్మన్ బద్రి నాగమణి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. పాస్టర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.

## వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ ఈల త్రిపాటి..



**ప్రజా జ్యోతి ఏప్రిల్ 9. బోధన్ రూరల్....**

నిజాంబాద్ జిల్లా బోధన్ డివిజన్లోని ఎడపల్లి మండలంలో వేసవికాలంలో నీటిని ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి శుక్రవారం రోజున ఎడపల్లి మండలంలోని నీటి సమస్యను జానకంపేట నీటి వద్ద ఏర్పాటు చేస్తున్న బూస్టర్ పంపు హౌస్ పనులను పరిశీలించారు అలీ సాగర్ వరకు నీటి సరఫరా అవుతుంది ఈ నీటి సరఫరా వేగం పెంచడంతోపాటు గ్రామాలలో నీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వెంట మిషన్ భగీరథ అధికారులు మరియు సర్పంచ్ తదితరులు ఆమె వెంట ఉన్నారు

## బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత...



**ప్రజా జ్యోతి.బోధన్ రూరల్. ఏప్రిల్10 :**

కరెంటు షాక్ తగిలి మరణించిన బోధన్ మండలంలోని ఖండ్గావ్ గ్రామానికి చెందిన రైతు మీసాలే ముకుంద్ కుటుంబానికి కల్దుర్కి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా జేపీఏ ఇన్సూరెన్స్ క్లెయిమ్ కింద 2,00,000రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని భార్య మీసాలే రమాబాయి కి అందజేశారు. ఈ సందర్భంగా సకాలంలో పంట రుణాలను రెన్యువల్ చేసిన రైతులకు రూ.2 లక్షల వరకు యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ సదుపాయం కలదని,కావున సంఘ పరిధిలోని రైతులు తమ పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకోవలసిందిగా సంఘ కార్యదర్శి శ్రీనివాస్ చారి రైతులకు సూచించారు. ఆయన వెంట బ్యాంకు మేనేజర్ సంతోష్ ఉన్నారు.

# జల్ జీవన్ మిషన్ పనులపై సమీక్ష సమావేశం

**కమ్మర్ పల్లి ఏప్రిల్ 10,ప్రజా జ్యోతి.**

కమ్మర్‌పల్లి మండలం నాగపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జల్ జీవన్ మిషన్ కార్యక్రమం పురోగతిపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పనుల ప్రగతి, ఎదురవుతున్న సమస్యలు, తక్షణ పరిష్కారాలపై చర్చించారు.

ఈ సందర్భంగా ఐఎన్‌టీఆర్ఏఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వెంకటేశ్వర్ గౌడ్, ఐఎన్‌టీఆర్ఏఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అమీర్ ఖాన్, గ్రిడ్ ఏఈ ఉదయ్ పాల్గొని గ్రామంలో సాగుతున్న తాగునీటి సరఫరా పనులపై వివరాలు వెల్లడించారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా పనులను వేగవంతం చేయాలని సూచించారు.

గ్రామ సర్పంచ్ కప్పదండి అశోక్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామ ప్రజలకు శాశ్వత నీటి వనరులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కే సంధ్య, పాలకవర్గ సభ్యులు




తదితరులపాల్గొన్నారు

# మోహన్ భగవత్ ఈనెల 11న. పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఈల త్రిపాటి..

**ప్రజా జ్యోతి. ఏప్రిల్ 10. బోధన్ రూరల్..**

నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి హాజరుకాను నేపథ్యంలో జిల్లా అధికారంతో కలిసి కలెక్టర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. కందకుర్తిలో కొనసాగుతున్న తుది ఏర్పాట్లను పరిశీలించి కలెక్టర్ అధికారులకు సూచనలు ఇచ్చారు మోహన్ భగవత్ పర్యటనలో ఎలాంటి లోటు పట్లు లేకుండా భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. బహిరంగ సభకు వచ్చి న వారి వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు ఎంపిక చేసిన స్థలంలో ఏర్పాటు చేయాలి సభా ప్రాంగణం

బార్కెట్లు తదితర వాటిని కలెక్టర్ పరిశీలించారు ఆర్ఎస్ఎస్ భద్రతకు ఒకటి కొద్దిగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఇలాంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అయ్యా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు సభస్థలం వద్ద అన్ని వసతులతో ఎన్నో అంబులెన్స్ అధ్యమాపక శకటనలు వైద్య బృందం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట బోధన్ సబ్ బోధన్.ఏ సిపి. శ్రీనివాస్ తాసిల్దార్ విట్టల్ శ్రావణ్ వివిధ శాఖల అధికారులు ఉన్నారు



# విద్యార్థుల అభ్యున్నతికి ఎమ్మెల్యే కృషి





## – గర్గుల్, క్యాసంపల్లి పాఠశాలల్లో డెస్కుల పంపిణీ

**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి గర్గుల్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 50 డ్యూయల్ డెస్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎల్లయ్య, సిఆర్పి రాములు, ప్రధానోపాధ్యాయులు, అలాగే బిజెపి వార్డ్ సభ్యులు విట్టల్ శ్రీనివాస్, అనుష నరేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు సతీష్, స్వామి, కార్యకర్తలు కరుణాకర్ రెడ్డి, స్వామి రాజు, రంజిత్, రమేష్ గౌడ్, ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే క్యాసంపల్లి పాఠశాలలో ఎమ్మెల్యే తన సొంత నిధులతో 29 డెస్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండగోని రవి, శ్రీధర్ రెడ్డి, తోట రవి, సంజీవరెడ్డి, నరసింహులు, తోట భాస్కర్, నరసింహారెడ్డి, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమాలను గ్రామ ప్రజలు అభినందించారు.

# ఇస్రోజీవాడి పాఠశాలలో ఉచిత డ్రెస్సులు, షూస్ పంపిణీ

## – ఫ్రీ ప్రైమరీ విధానానికి మంచి స్పందన

**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ ప్రైమరీ విధానంలో భాగంగా విద్యార్థులకు ఉచితంగా డ్రెస్సులు, షూస్, సాక్స్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించగా చిన్నారులు ఆనందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ, ఫ్రీ ప్రైమరీ విధానం ద్వారా చిన్నారులకు ప్రారంభ దశలోనే నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిలో విద్యపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ పథకం అమలుతో ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరుగుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు వస్తున్నారని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంజిత, జ్యోతి, ఇంద్ర, మౌనిక, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రభుత్వం



అందిస్తున్న ఈ సదుపాయాలు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.

# ప్రపంచ హోమియోపతి దినోత్సవ వేడుకలు





**కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)**
కామారెడ్డిలో ఎన్జీవోస్ కాలనీలో గల ప్రభుత్వ హోమియోపతి వైద్యశాలలో ఆయుర్వేద హోమియోపతి యునాని వైద్య శిబిరంను 14వ వార్డ్ కౌన్సిలర్ రాంశెట్టి హర్షిత ప్రారంభించారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్ చేపట్టి ఉచితంగా మందులు అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా డైరెక్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ మరియు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ వరంగల్ ఆదేశానుసారము శుక్రవారం హోమియోపతి, ఆయుష్ డే నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులు, కీళ్ల వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు, చర్మవ్యాధులు మధుమేహము, అర్షమొల, బ్లడ్ ప్రెషర్ మొదలగు దీర్ఘకాలిక అన్ని రకములైన వ్యాధులకు వైద్యులచే పరీక్షించి ఉచితంగా జరిపారు. ఆయుర్వేద, హోమియో, యునాని మందులు అందించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవీందర్ గౌడ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ మాలికా జునైడి, వైద్యురాలు నహిదా తరుణ్ణం, డాక్టర్ విజయ, డాక్టర్ దేవయ్య, కిషోర్, ఫార్మసిస్. జ్యోత్స్న, సుమలత, రాజన్న, సిబ్బంది పాల్గొన్నారు.

# డోంగ్లి మండల నూతన తాసిల్దార్ బాధ్యతల స్వీకారం



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 10**
డోంగ్లి మండలానికి నూతన తాసిల్దార్‌గా జి. రంజిత్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, స్థానిక అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.
తాసిల్దార్ జి. రంజిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకంగా మరియు సమర్థవంతంగా సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మండలంలో ఉన్న భూసంబంధిత సమస్యలు, వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు.
స్థానిక ప్రజలు మరియు రైతులు కొత్త తాసిల్దార్ బాధ్యతలు చేపట్టినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, తమ సమస్యలకు త్వరగా పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వడదెబ్బపై ఉపాధి హామీ కూలీలకు అవగాహన...



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి);**
నాగిరెడ్డిపేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బపై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ప్రస్తుత వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన వడదెబ్బ మూలంగా కలిగే దుష్పరిణామాలను,అనారోగ్యాలపై వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించారు. ఎండ ఎక్కువగా ఉండడం వల్ల తెల్లటి కాటన్ దుస్తులను ధరించాలని,నీళ్ళు,మజ్జిగ, నిమ్మరసం,ఓఆర్ఎస్ ఎక్కువగా తాగాలని సూచించారు. శీతల పానీయాలు తాగకూడదని,ఎండలో ఎక్కువసేపు ఉండకూడదని,దీని ద్వారా వాంతులు, విరేచనాలు కలగడం, తలనొప్పి వంటి లక్షణాలు ఉంటాయని, అలాంటి లక్షణాలు ఉన్నట్టయితే వారు వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి తగిన చికిత్స తీసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ప్రథమ చికిత్స కిట్,వోఆర్ది సాచెట్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ గులపల్లి లక్ష్మి నారాయణ,వైద్య ఆరోగ్య సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నాయకుల ముందస్తు అరెస్ట్

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి);**
ముదిరాజ్ హక్కుల పోరాటం నేపథ్యంలో 'చలో గాంధీభవన్' పిలుపులో భాగంగా నాగిరెడ్డిపేట పోలీసులు శుక్రవారం తెల్లవారుజామునే ముదిరాజ్ సంఘ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ ఎంపీపీ దివిటీ రాజదాస్,నాగిరెడ్డిపేట్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బాలయ్య ఉన్నారు.



# మహిళ యువతకు శిక్షణ తరగతులు ప్రారంభం

**-నాబార్డు ఆర్థిక సహాయంతో ఉచిత ఉపాధి శిక్షణ తరగతులు**

**-స్వార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ,భోజన సదుపాయం**

**-స్వార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఉపాధి శిక్షణ ఎంతో మేలు సీఈఓ విమల సూచన**



**సదాశివనగర్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)**
మహిళ యువతకు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాన్ని లింగంపల్లి గ్రామంలో సర్పంచ్ టేక్రియాల లావణ్య-రమేష్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ మహిళ యువతకు స్వయం ఉపాధి శిక్షణ తరగతులు స్వరడ్స్ స్వచ్ఛంద సంస్థ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో గ్రామీణ హౌత్సాహికులు అభివృద్ధి సంస్థ నాబార్డ్ ఆర్థిక సహాయంతో ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అన్నారు. మహిళా యువతులు మగ్గం వర్క్ నేర్చుకుంటే భవిష్యత్తు మీదే కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా ఎదగచ్చని సదాశివనగర్ మండల మహిళలు ఎవరైనా ఈ శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని అన్నారు. శిక్షణ తరగతులు 37 రోజులపాటు ఉచితంగా నిర్వహించడం జరుగుతుంది శిక్షణకు సంబంధించిన అన్ని వసతులు ఉచితంగా అందజేయబడతాయి శిక్షణ పొందే మహిళలకు మధ్యాహ్నం భోజన సౌకర్యం ఉంటుంది అన్నారు. మగ్గం వర్క్ శిక్షణ తరగతులకు ఈరోజు నుంచి కూడా శిక్షణ తరగతులకు హాజరు కావచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం ఉప సర్పంచ్ శ్యామ్ రావు. స్వరడ్స్ స్వచ్ఛంద సంస్థ సీఈవో విమల. శ్రీనివాస్. అగ్రికల్చర్ ఏఈఓ మహిళ సంఘాల సీసీ నరేందర్. మహిళా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మహిళా సంఘాల సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు టీకాల నియంత్రణ కార్యక్రమం విజయవంతం

**-టీకాల ద్వారా పాల ఉత్పత్తి, పశువుల ఎదుగుదల డాక్టర్ సూచన**

**-395 పశువులకు టీకాలు**

**-8 వ దశ ప్రారంభించిన సర్పంచ్**



**సదాశివనగర్, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)**
జాతీయ పశువ్యాధి నియంత్రణలో భాగంగా ఫుడ్ అండ్ మౌత్ వాక్సినేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం ధర్మారావుపేట్ గ్రామం లో నిర్వహించారు. మండలపశు వైద్యాధికారి డాక్టర్ రాంప్రసాద్. సర్పంచ్ షేక్ ఉమర్. 8 వ దశ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ ఫుడ్ అండ్ మౌత్ వ్యాధులు పశువుల లో వేగంగా వ్యాపించే వైరల్ వ్యాధి అని దీనివలన పాలు తగ్గడం పెరుగుదల తగ్గడం వంటి సమస్యలు రావడం వలన రైతులకు భారీ ఆర్థిక నష్టం కలుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 395 పశువులకు టీకాలు వేయడం జరిగింది. టీకాలు వేసిన ప్రతి పశువు వివరాలు భారత్ పశుదాం యాప్ ద్వారా నమోదు చేయడం జరిగింది అలాగే పశువుల యజమానులు రిజిస్టర్ మొబైల్ నెంబర్లకు ఓటీపీ పంపించి ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయడం తద్వారా డేటా నమోదు పారదర్శకంగా నిర్వహించబడింది అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ అహల్య. ఓఎస్ సాయి. ఇస్మాయిల్. గోపాల మిత్రులు కాశిరెడ్డి. రాజేశ్వర్. మురళి. పాడి రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక రోడ్డు నిర్మాణం పూర్తి

**- తిమ్మక్‌పల్లి గ్రామంలో నూతన పాలకవర్గం చర్యలు**





**కామారెడ్డి రూరల్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం తిమ్మక్ పల్లి గ్రామంలో స్మశాన వాటికకు వెళ్లే రహదారి గత కొన్ని రోజులుగా వర్షాకాలంలో దెబ్బతిని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ముఖ్యంగా అంత్యక్రియల సమయంలో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను గుర్తించిన తిమ్మక్‌పల్లి గ్రామ నూతన పాలకవర్గం వెంటనే స్పందించి స్మశాన వాటికకు వెళ్లే రహదారిని కొత్తగా నిర్మించారు. సర్పంచ్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి కలిసి పనులను పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తి చేశారు.రోడ్డు నిర్మాణం పూర్తవడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే ఇబ్బందులు ఇకపై తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో గ్రామ పాలకవర్గం తీసుకుంటున్న చర్యలను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం...

**ప్రజా జ్యోతి.బోధన్ రూరల్. ఏప్రిల్ 10..**
నేడు రెండవ శనివారం సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ లో భాగంగా 33/11 కె.వి. బోధన్ సబ్ స్టేషన్ పరిధి, బోధన్ పట్టణంలోని అన్ని కాలనీలకు మధ్యాహ్నం 03 గంటల నుండి 05:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ బోధన్ పట్టణ 1ఏఈ నాయిని కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# 99 రోజుల ప్రాణాలికలో యోగా డే నిర్వహణ

**రామారెడ్డి ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పిహెచ్‌సి రామారెడ్డి లో యోగా దే నిర్వహించబడింది.ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ..రోగులు మరియు సిబ్బందికి యోగా ప్రయోజనాల పై అవగాహన కల్పించబడింది. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితం పొందవచ్చు.యోగా మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.యోగా కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. యోగా హృదయ సంబంధిత సమస్యల నుండి రక్షిస్తుంది.యోగా శరీరానికి లవచికత పెంచుతుంది. యోగా నిద్రలేమి సమస్యలను తగ్గిస్తుంది.అందరూ రోజుకు కనీసం 45 నిమిషాలు యోగా చేయడం అలవాటు చేసుకోవాలి.ఈ కార్యక్రమం లో డాక్టర్ చైతన్య ఆయుష్ మెడికల్ ఆఫీసర్, ల్యాబ్ టెక్నాషియన్ పవన్, హెల్త్ సూపెర్వైసోర్ జానకి, ఏఎన్ఎం లు, పేషెంట్స్,సిబ్బంది ఉన్నారు.



# పదవీ విరమణ ఉద్యోగులకు సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 10. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని పదవీ విరమణ చేసిన ఉద్యోగుల భవనంలో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ భద్రతపై సమగ్ర సమాచారం అందించబడింది.

ప్రస్తుతం విస్తరిస్తున్న సైబర్ నేరాలపై పోలీసులు వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రకటనల ద్వారా మోసాలు, సోషల్ మీడియా అండ్ ఏపీకే స్కాములు, డిజిటల్ అరెస్ట్ స్కాములు, ఇతరుల పేరుతో మోసాలు, పెట్టుబడి మోసాలు, డెబిట్/క్రెడిట్ కార్డ్ మోసాల వంటి అంశాలపై వివరించారు.

ప్రజలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, లింకులు నమ్మవద్దని సూచించారు. వ్యక్తిగత సమాచారం, ఓటిపిలు, బ్యాంక్ వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని హెచ్చరించారు.

ఏవైనా సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా https://cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై బాలరెడ్డి, డి4సి ఎస్సై నరేష్, పోలీస్ కానిస్టేబుల్ ప్రవీణ్ పాల్గొన్నారు.



# నిరంతర కృషి విజయానికి కీలకం

**-ప్రఖ్యాత చెఫ్ గా అంతర్జాతీయ వంటకాల్లో నైపుణ్యం**

**-10 పరీక్షలు 5 సార్లు, కిచెన్ అసిస్టెంట్‌గా ప్రారంభించి చెఫ్ గా స్థిరత్వం**

**-విరాట్ కోహ్లీ పోలికలతో చెఫ్ సమీర్ అలీ**

**సదాశివనగర్, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)**

క్రికెటర్ విరాట్ కోహ్లీని అద్భుతంగా పోలి ఉండటంతో పాటు, వాణిజ్య ప్రకటనలలో అతని బాడీ డబుల్ గా కూడా పనిచేసిన చెఫ్ సమీర్ అలీ అంచెలు అంచెలుగా ఎదిగి అందరి ఆదరణ పొందుతున్నారు. కామారెడ్డి జిల్లాలోని పాల్వంచ గ్రామంలోని ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చి, ప్రారంభంలో విద్యాపరంగా సవాళ్లను ఎదురుకొని చిన్న వయసులో బంధువుల దగ్గర పద్మజి వాడి గ్రామంలో ప్రైమరీ పాఠశాలను అభ్యసించి అతను హైదరాబాద్‌లో ఒక గౌరవనీయమైన చెఫ్‌గా, ఫిట్‌నెస్ ప్రియుడిగా మరియు ఫ్యాషన్ మోడల్‌గా స్థిరపడ్డాడు.

చెఫ్ సమీర్ అలీ, విరాట్ కోహ్లీని పోలి ఉండటం వల్ల గుర్తింపు పొందారు. అతను ప్రకటన చిత్రాలలో కోహ్లీకి బాడీ డబుల్‌గా పనిచేశారు.

ఆయన ప్రస్తుతం హైదరాబాద్‌లో ఫ్రీలాన్స్ చెఫ్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నారు.

ప్రపంచ స్థాయి వంటకాలలో చెఫ్ సమీర్ అలీ విశిష్ట గుర్తింపు పొందారు.ప్రజలు కొన్నిసార్లు అతన్ని చూసి ఆశ్చర్యపోయి, “ఇతనే విరాట్ కోహ్లీ” అని అప్రయత్నంగా అనేస్తారు. ఈ అసాధారణ పోలిక చెఫ్ సమీర్ అలీకి గుర్తింపుగా మారింది, అంతేకాకుండా ఆయన ప్రకటనల చిత్రాలలో విరాట్ కోహ్లీకి బాడీ డబుల్‌గా కూడా పనిచేశారు. అయితే, కఠినమైన పరిస్థితులు ఎదురైనా తనదైన ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకున్నారు. కష్టపడి పనిచేసే ప్రతిభావంతుడైన చెఫ్, ఫిట్‌నెస్ మరియు ఫ్యాషన్ మోడల్ అనేదే అతని అసలు గుర్తింపు. చిన్న గ్రామంలో జన్మించిన సమీర్ అలీ ప్రయాణం అంత సులభం కాదు. పరిమిత వనరులు మరియు ఈ రంగంలో కుటుంబ నేపథ్యం లేకపోవడంతో, అతను విద్యాపరంగా ఇబ్బందులు ఎదుర్కొని, పదవ తరగతి పరీక్షను ఐదుసార్లు రాశాడు.



మొదట్లో క్రికెటర్ కావాలన్నది అతని కల, కానీ వ్యక్తిగత సమస్యల వల్ల ఆ కోరిక నెరవేరలేదు. అయినప్పటికీ, అతను ధైర్యం కోల్పోకుండా తన జీవిత గమనాన్ని మార్చుకోవాలని నిశ్చయించుకున్నాడు. అతను తన వృత్తిని కిచెన్ అసిస్టెంట్‌గా ప్రారంభించి, బెంగళూరులోని ఒక ఇటాలియన్ రెస్టారెంట్‌లో చెఫ్‌లు మార్క్స్ మరియు లాటిల మార్గదర్శకత్వంలో వంటలో ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పొందాడు. ఆ తర్వాత, అతను ఆలివ్ బార్ అండ్ ఫిరంగి కిచెన్ పానీ మరియు మంగీ కేఫ్ వంటి ప్రఖ్యాత రెస్టారెంట్లలో పనిచేస్తూ అంతర్జాతీయ వంటకాలలో నైపుణ్యం సంపాదించాడు. ఇలా నిరంతర కృషితో ప్రముఖుడిగా ఎదిగి అటు స్వగ్రామంలో ఇటు సొంత జిల్లా రాష్ట్రవ్యాప్తంగా మంచి ఆదరణ పొందుతున్నారు. తాను చెఫ్‌గా సంతోషంగా, సంతృప్తిగా ఉన్నానని అతను గర్వంగా చెబుతాడు. తెలుగు ప్రముఖులు, హైదరాబాద్ వ్యాపార వర్గాలతో ఆయన కలిసి పనిచేయడం ఆయన పెరుగుతున్న పలుకుబడికి నిదర్శనం. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో నివసిస్తున్నారు.

అతను ఒక పబ్‌తో అనుబంధం కలిగి ఉండటంతో పాటు, ఫ్రీలాన్స్ చెఫ్ కన్సల్టెంట్‌గా కూడా సేవలు అందిస్తున్నాడు. ఒక చిన్న గ్రామం నుండి గౌరవనీయమైన చెఫ్‌గా, ఫిట్‌నెస్ ప్రియుడిగా మరియు మోడల్‌గా ఎదిగిన ఫిట్ చెఫ్ అలీ ప్రయాణం, పట్టుదల మరియు ధైర్యం కలలను నిజం చేయగలవనే వాస్తవానికి ఒక ప్రకాశవంతమైన నిదర్శనం. వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, నిరంతర కృషి విజయానికి కీలకం అని ఆయన యువతకు సందేశం ఇస్తున్నారు. ఆయన తన వృత్తిపరమైన





మరియు ఫిట్‌నెస్ కార్యకలాపాలను ప్రజలు అభిమానులతో ఫేస్బుక్ ఇంస్టాగ్రామ్ వాట్సాప్ లలో పంచుకుంటారు.

## బీర్‌మల్ తండాలో ఎస్. ఐ మహేందర్ అవగాహన సదస్సు

**గాంధారి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని బీర్‌మల్ తండాను శుక్రవారం ఎస్.ఐ మహేందర్ సందర్శించి గ్రామస్తులకు భద్రతా చర్యలు, చట్టాలపై అవగాహన కల్పించారు. బార్డర్ ప్రాంతానికి సమీపంగా ఉన్న ఈ గ్రామంలో నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను అరికట్టడంలో కలిగే ప్రయోజనాలను వివరించారు.గంజాయి సాగు, విక్రయం, వినియోగం పూర్తిగా చట్ట విరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఇక సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పిస్తూ, ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తెలియని లింకులు, కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు



సూచించారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విధులకు గైర్హాజరైన పంచాయితీ కార్యదర్శి

**-జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన డిఎల్పివో**

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్10(ప్రజాజ్యోతి);**

నాగిరెడ్డిపేట్ మండలంలోని మెట్లకుంట తండా పంచాయితీ కార్యదర్శి విధులకు గైర్హాజరైనట్లు డిఎల్పీవో సురేందర్ తెలిపారు.శుక్రవారం మెట్లకుంట తండా గ్రామా పంచాయతీని సందర్శించి పంచాయతీ అభివృద్ధిపై గ్రామా సర్పంచ్ తో చర్చించగా ఉదయం 11 గంటలకు అయినా విధులకు హాజరుకాలేదని,ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.విధులకు సక్రమంగా హాజరుకాకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరించే గ్రామ పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు ఉంటాయని .గ్రామ పంచాయతీల అభివృద్ధి, పారిశుద్ధ్యం, ఇతర సేవలలో నిర్లక్ష్యం వహిస్తే, పంచాయతీ కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలు తప్పని హెచ్చరించారు.



## ఎకరాకు 60. బస్తాల వరి పంట పండించిన బోధన్ రైతుల రికార్డు..

**ప్రజా జ్యోతి. బోధన్ రూరల్ ఏప్రిల్ 10..**

నిజాంబాద్ జిల్లా బోధన్ డివిజన్లోని రైతులు వరి సాగులో రికార్డు సాధించారు ఇక నాకు 60 బస్తాలు పండించి తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారు. కోతలు మొదలుపెట్టి 20 రోజులు కావస్తున్న అధిక దిగుబడులు పండించడంలో బోధన్ రైతులకు ప్రత్యేక గుర్తింపు లభించింది. బోధన్ కోటగిరి రుద్రూర్ వర్ని మండలాలలో ఒక్కొక్క రైతు ఎకరానికి 55 నుండి 60 బస్తాలు పండించడం జరిగింది పంట. ప్రభాకర్ ది చెయ్ ఎకరానికి 56 బస్తాలు వరి పంట పండించారు 45 ఎకరాలు కవులు భూమి. ఇంటి భూమి 5 ఎకరాలు. అ డవ సాయి రెడ్డి 8 ఎకరాలు కవులు చేస్తున్నాడు. ఎకరానికి 59. బస్తాలు కాడికి పంట పండించారు. ప్రస్తుతం వచ్చిన దిగుబడితో రైతు సంతోషం వ్యక్తం చేశారు ఆయన ఆదర్శ రైతుగా పేర్కొన్నారు

